**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869



# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU


We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu


అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 177, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 మంగళవారం, 12-12-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


# వైఎస్సార్ లా నేస్తం

● **యువ న్యాయవాదులకు తొలి 3 సంవత్సరాలు అండగా ఉంటూ, ఊతమిస్తూ..**

● **2023-24 సంవత్సరానికి రెండో విడత..**

అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా 2,807 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ. 5,000 స్టైఫండ్ చొప్పున జులై, 2023 డిసెంబర్, 2023 (6 నెలలు) కు ఒక్కొక్కరికి రూ. 30,000 ఇస్తూ, మొత్తం రూ. 7,98,95,000 ను నేడే (11.12.2023) సీఎం క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువ లాయర్లు వృత్తిలో నిలదొక్కుకునేలా 3 ఏళ్ల పాటు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.60,000 చొప్పున రెండు దఫాల్లో చెల్లిస్తూ, మూడేళ్లకు మొత్తం రూ.1,80,000 స్టైఫండ్ అందిస్తున్న జగనన్న ప్రభుత్వం.. ఈ (11-12-2023) అందిస్తున్న సాయంతో కలిపి ఇప్పటివరకు 6,069 మంది యువ న్యాయవాదులకు ఈ నాలుగున్నరేళ్లలో అందించిన మొత్తం ఆర్థిక సాయం రూ. 49.51 కోట్లు

న్యాయవాదుల సంక్షేమం కోసం అడ్వకేట్ జనరల్ ఆధ్వర్యంలో లా, ఫైనాన్స్ సెక్రటరీలు సభ్యులుగా రూ.100 కోట్లతో "అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్" ను ఏర్పాటు చేసి, న్యాయవాదుల అవసరాలకు రుణాలు, గ్రూప్ మెడిక్లెయిమ్ పాలసీలు, ఇతర అవసరాలకోసం ఈ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే రూ. 25 కోట్ల ఆర్థిక సాయం అందించిన జగనన్న ప్రభుత్వం..

ఈ ట్రస్ట్ నుంచి ఆర్థిక సాయం కోరే అడ్వకేట్స్ ఆన్ లైన్ లో sec_law@ap.gov.in లేదా నేరుగా లా సెక్రటరీకి అప్లై చేసుకోవాలి.

**"వైఎస్సార్ లా నేస్తం" పథకానికి సంబంధించి ఏ రకమైన ఇబ్బందులున్నా జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నంబర్**

మరింత సమర్థవంతంగా పథకాన్ని మానిటర్ చేసేలా.. ఏక కాలంలో యువ న్యాయవాదులు పెద్ద మొత్తం సొమ్ము అందుకుని వారి అవసరాలు తీర్చుకునేందుకు మరింత ఉపయోగపడేలా.. ప్రతి ఆరు నెలలకోసారి బటన్ నొక్కి లబ్ది అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

పథకానికి అప్లై చేసుకోదలిచిన వారు https://ysrlawnestham.ap.gov.in వెబ్ సైట్ లో తమ పేరును నమోదు చేసుకుని బ్యాంకు అకౌంట్, ఆధార్ నంబర్ ను పొందుపరిచి సర్టిఫికెట్స్ అప్లోడ్ చేయాలి..

# సామాజిక సాధికారితకు సీఎం వైయస్ జగన్ కృషి

● **చంద్రబాబుకు మళ్లీ బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు**

● **సామాజిక జైత్ర యాత్ర.. హోరెత్తిన చెన్నూరు**

వైయస్ఆర్ జిల్లా: కమలాపురం నియోజకవర్గం చెన్నూరులో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, యువనేత నరేన్ రామాంజులరెడ్డిల అధ్వర్యంలో సామాజిక సాధికార బస్సు యాత్ర సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రులు ఆదిమూలపు సురేష్, అంజాద్ బాషా, మేరుగ నాగార్జున, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ హాజరయ్యారు.

నమ్మి ఓటు వేసిందుకు సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం సామాజిక సాధికారితకు కృషి చేసిందని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. సీఎం వైయస్ జగన్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు టీడీపీ నేతలు పేద పిల్లలకు ఇంగ్లీష్ విద్య వద్దన్నారు.. కానీ సీఎం ఇంగ్లీష్ మీడియాన్ని తీసుకువచ్చారన్నారు. "నేను దళితుడిని.. నేను మంత్రినయ్యా. కడప నుంచి



ఓ మైనార్టీని డిప్యూటీ సీఎంను చేశారు. కులం, మతం చూడకుండా అందరిని సీఎం వైయస్ జగన్ అభివృద్ధి చేశారు. చంద్రబాబు మాత్రం కులాల మధ్య చిచ్చు పెట్టారు. కులాలను విడగొడితే వైయస్ఆర్‌సీపీ ఓడిపోతుందని చంద్రబాబు అనుకుంటున్నారు" అని మంత్రి ఆదిమూలపు దుయ్యబట్టారు.

చంద్రబాబుకు ప్రజలు మళ్లీ బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో నోటాతో పోటీ పడ్డారు. తెలుగు ప్రజలు బాబును, పవన్ కళ్యాణ్‌ను నమ్మడం లేదని ఆదిమూలపు అన్నారు.

చంద్రబాబును నమ్మొద్దు

దళితులుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అంటూ దళితులను అవమానించిన వ్యక్తి చంద్రబాబు. అదే సీఎం జగన్ మాత్రం అందరిని అక్కున చేర్చుకున్నారు. చంద్రబాబు హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలపై అధిక దాడులు జరిగాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చాలా తగ్గుముఖం పట్టాయి. ఎట్టి పరిస్థితుల్లో చంద్రబాబును నమ్మొద్దు

-మంత్రి మేరుగ నాగార్జున

## లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం: డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డి


మంగళగిరి, డిజిపి కార్యాలయం: డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ రాజేంద్రనాథ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నిన్న రాష్ట్ర వ్యాప్తంగా న్యాయస్థానం ఏర్పాటు చేసిన 386 ప్రత్యేక బెంచ్ ల ద్వారా జరిగిన లోక్ అదాలత్ లో పోలీస్ శాఖకు సంభందించి మొత్తం 1,22,146 కేసులను పరిష్కరించడం జరిగింది. అందులో 19,150(UnderInvestigation cases-7970. ్రావఅఒఉఅస్త్రుతీఘఉశ్రీ ఘ్రింవం%-11180) కంపౌండబుల్ %ఙ్రూజ% కేసులు (భూమి, ఆస్తి, హక్కులపై వివాదాలు,చిన్న నష్టాలు, గాయాలు, చిన్న దొంగతనాలు, దోపిడీలు, సాదారణ స్థాయిలో హింస).వంటి కేసులు కాగా ఐపిసి కాని ఇతర కేసులు మరియు పెట్టి కేసులు 1,02,996 కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించడం జరిగింది. లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎన్‌టిఆర్ జిల్లా, నెల్లూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం, కడప,చిత్తూరు జిల్లా ఎస్పీలను, సిబ్బందిని అభినందించారు.


2 bedroom 2bath Apartments for sale

Attractive Very attractive price

Location: Mangalagiri, AP

Call - 9440662699



RAJADHANIVARTALU.COM
9440662699


# ప్రారంభోత్సవాల వివరాలు

పుంగనూరు:

● పుంగనూరు లో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు,డా. వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్ లకు మరియు ఆర్ ఓ ప్లాంట్స్ కు ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర అటవీ,విద్యుత్, పర్యావరణ,శాస్త్ర,సాంకేతిక భూగర్భ గనుల శాఖా మంత్రి డా. పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి...

ప్రారంభోత్సవాల వివరాలు

● కపడమిట్టపల్లి లో రూ.20.80 లక్షల తో నిర్మించిన వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్

● వనమలదిన్నెలో రూ. 23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం... మరియు రూ. 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనమునకు ప్రారంభోత్సవం

● హనుమంత రాయ దిన్నెలో సిజిఎఫ్ గ్రాండ్ తో రూ. రెండు కోట్లతో శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం పునర్నిర్మాణ భాగంగా నిర్మించిన ఆలయమునకు ప్రారంభోత్సవం

●ఉచిత రక్షిత మంచినీటి పథకం కింద రూ.15 లక్షల తో (ఒక్కొక్క ప్లాంట్ రూ.5 లక్షలు)ఏటవాకిలి, మంగళం, ఉలవలదిన్నెలో ఆర్ ఓ ప్లాంట్ ల ప్రారంభోత్సవం.

● ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రుబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ : పియఎఫ్ సి ఫండ్ కింద రూ.3.07 కోట్ల తో ఎం.సి పల్లిలో,రూ.3.22 కోట్ల తో చంద్ర మాకులపల్లి లో 33/11కెవి విద్యుత్ ఉప కేంద్రం లకు ప్రారంభోత్సవం

● రాగానిపల్లి లో రూ. 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ. 23.94 లక్షలతో నిర్మించిన ఆర్ బి కే రూ.20.80 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లకు ప్రారంభోత్సవం..

● రాష్ట్ర అటవీ,విద్యుత్, పర్యావరణ,శాస్త్ర సాంకేతిక భూగర్భగనుల శాఖ మంత్రి కామెంట్స్..

● పుంగనూరు లో ఎలక్ట్రిక్ బస్సుల తయారీ సంస్థ పెప్పర్ మోషన్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం భూమి ఇచ్చిన కుటుంబం నకు వారి కుటుంబము లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం ఇస్తామని మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హామీ

● రైతులకు సంతృప్తికరంగా పరిహారం ఉంటుందన్న మంత్రి.

● పుంగనూరు ప్రాంతం అభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎలక్ట్రిక్ బస్సుల తయారీ సంస్థకు ఇక్కడ భూములు ఇవ్వాలని నిర్ణయించారు

● పెప్పర్ మోషన్ కంపెనీ ఏర్పాటు నిమిత్తం భూసేకరణ కోసం నిధులు జమ చేయాల్సి ఉంది

● కంపెనీ వారు నిధులు చెల్లించిన వెంటనే రైతులకు సంతృప్తి కరమైన విధంగా పరిహారం చెల్లిస్తాం

● అదేవిధంగా భూమి ఇచ్చిన వారి కుటుంబం లో ఉన్న అర్హులైన అందరికీ ఉద్యోగాలు కల్పిస్తాం

● ఫ్యాక్టరీలు ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందు తుందనేందుకు నిదర్శనం కియా

● కియా వలన అన్ని రకాలా ఆ ప్రాంతం అభివృద్ధి జరిగింది. భూమి ధర కూడా పెరిగాయి

● అందుకే సిఎం శ్రీ వైఎస్ జగన్ మెహన్ రెడ్డి మన ప్రాంతంలో పెప్పర్ మోషన్ పెట్టాలని తలచారు

● రైతులకు నష్టం లేకుండా... అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు కల్పిస్తాం

● అర్హులందరికీ ఉద్యోగాలు ఇవ్వడం ద్వారా కుటుంబాలు ఆర్థికంగా బాగు పడుతాయి.

● పుంగనూరు మండలం లో నేడు దాదాపు గా రూ.10 కోట్లు విలువ చేసే అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసాం...

● ఆర్ బి కే లు, గ్రామ సచివాలయాలు, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లు విద్యుత్ ఉప కేంద్రాల కు ప్రారంభోత్సవాలు చేశాం..

● ఈ నెల 11,12 వ తేదీ లలో రొంపిచర్ల, సదుం మండలాలలో పూర్తి అయిన అభివృద్ధి పనులకు ప్రారంభత్సవాలు చేస్తాం..

● రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉదార స్వభావం తో వెనుక బడిన ప్రాంతం అయిన ఈ ప్రాంతం అభివృద్ధి కి ప్రత్యేక దృష్టి తో అభివృద్ధి పనులను మంజూరు చేశారని..ఈ పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తామన్నారు..

ఎన్నికల వచ్చేలోపు చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తా

ప్రతి ఊరికి ఓవర్ హెడ్ ట్యాంక్, రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతున్నది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డప్ప,రాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పలమనేరు కుప్పం మదనపల్లె అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, జడ్పీసీఈఓ ప్రభాకర్ రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ కృష్ణారెడ్డి,పి ఆర్ డీఈ చంద్రశేఖర్ రెడ్డి,తహసీల్దార్ సీతారాం,ఎంపీడీఓ నారాయణ, పుంగనూరు ఎంపిపి భాస్కర్ రెడ్డి, బోయకొండ గంగమ్మ పాలకమండలి చైర్మన్ నాగరాజ రెడ్డి,ఎ ఎం సి చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి, కృష్ణమూర్తి,చంద్రారెడ్డి యాదవ్, సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

